క్లుప్తంగా

ధ్రువీకరణ పత్రాలు, బంగారు ఆభరణాలు ఇవ్వండి

ఇండియన్ బ్యాంక్ అధికారులను ఆదేశించిన వినియోగదారుల కమిషన్

చిలకలపూడి(మచిలీపట్నం): ఖాతాదారులకు ఆస్తి ధ్రువీకరణ పత్రాలు, బంగారు ఆభరణాలు అందజేయాలని వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు చింతలపూడి కిషోర్‌కుమార్, సభ్యులు నందిపాటి పద్మారెడ్డి, శ్రీలక్ష్మీ రాయల శుక్రవారం తీర్పు చెప్పారు. కృత్తివెన్నులోని ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్‌లో శ్రీనివాస మహంకాళ రావు అనే వ్యక్తి వ్యవసాయ పంట రుణం, గోల్డ్ లోన్ తీసుకున్నారు. అనంతరం ఆయన మృతి చెందారు. లీగల్ హెయిర్ అయిన అతని భార్య పి.సీత పంట రుణం, గోల్డ్‌లోన్ చెల్లించినప్పటికీ బ్యాంకు అధికారులు హామీ పెట్టిన పత్రాలు, బంగారు ఆభరణాలు తిరిగి ఇవ్వకపోవడంతో వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. విచారణ చేసిన అనంతరం కమిషన్ ధ్రువీకరణ పత్రాలు, బంగారంతో పాటు మానసిక వేదన కలిగించినందుకు రూ. 25 వేలు, వ్యాజ్యం ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు తీర్పు చెప్పిన 30 రోజుల్లోగా సీతకు చెల్లించాలని ఆదేశించారు.

మునేరుకు భారీగా వరద నీరు

పెనుగంచిప్రోలు: మునేరుకు ఎగువన ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గురువారం అర్ధరాత్రి నుంచి మునేరుకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. శ్రీతిరుపతమ్మ వారి ఆలయం వద్ద మునేరులోకి ఎవరూ వెళ్లకుండా గేటు వేయించి హోం గార్డులను రక్షణగా ఏర్పాటు చేశారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక స్పందన

కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శివనారాయణరెడ్డి



ఉద్యోగుల సమస్యలు వింటున్న కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శివనారాయణరెడ్డి

చిలకలపూడి(మచిలీపట్నం): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ డి.శివనారాయణరెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో శుక్రవారం వివిధ శాఖల ఉద్యోగుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. శివనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి నెల మూడో శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం ద్వారా ఉద్యోగుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వాటిని జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకుని వాటిని పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను నమోదు చేసి కలెక్టర్ రాజాబాబు దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులతో తగిన చర్యలు చేపట్టేందుకు పంపుతామన్నారు. ప్రత్యేక స్పందన కార్యక్రమంలో 12 వినతిపత్రాలను స్వీకరించామని తెలిపారు. ఏపీ రివైజ్డ్ నేషనల్ టీబీ కంట్రోల్ ప్రోగ్రాం కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం వారు 2014 జూన్ 2వ తేదీ నాటికి 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేశామని, తమ సర్వీసులను కూడా క్రమబద్ధీకరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ సీపీఎస్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ జీవీ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ టీవీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర దిన వేడుకలకు ముందస్తు ఏర్పాట్లు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): 77వ భారత స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డికి వివరించారు. స్వాతంత్య్ర దిన వేడుకల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి శుక్రవారం తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం నుంచి కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఆగస్టు 15 వ తేదీన నిర్వహించే 77వ స్వాతంత్య్ర దిన వేడుకలకు నగరపాలక సంస్థ, సాధారణ పరిపాలన శాఖ, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, ఫైర్ శాఖలతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్వాతంత్య్ర దిన వేడుకలకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు విధులను కేటాయిస్తామన్నారు. స్టేడియంతో పాటు పరిసరాలు, ప్రాంగణాన్ని వేడుకలకు అనుగుణంగా సిద్ధం చేస్తున్నామన్నారు. సామాన్య ప్రజలకు వీఐపీలు, వీవీఐపీలకు సౌకర్యాలు, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేడుకలకు ప్రతి రోజు నిర్వహించే రిహార్సల్స్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ ఢిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి వివరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మోపిదేవి: దేవదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంపుదల చేయడంపై దేవదాయ శాఖ సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు. దేవదాయ, ధర్మాదాయ శాఖ పరిపాలన, ధార్మిక సిబ్బంది సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిబాబు అధ్యక్షతన జిల్లా స్థాయి అర్చక స్వాములు, ఎన్ఎంఆర్‌ల సమావేశం మోపిదేవి టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. సాయిబాబు మాట్లాడుతూ సిబ్బంది మిగిలిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాయకులు తిమ్మన రామకృష్ణ, చంద్రశేఖర్ శర్మ, సత్యశ్రీ, నరేంద్రశర్మ, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

సందర్శకులు కోటి..ఆదాయం రూ.10 కోట్లు

- గణనీయంగా పెరిగిన తిరుపతమ్మ ఆలయ ఆదాయం
- 2022-23లో రూ.10.33 కోట్లకు పైగా వార్షిక రాబడి
- 2021-22 కంటే రూ.2.18 కోట్లకు పైగా అదనం
- రూ.15 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు



పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మవారి ఆలయం (ఇన్‌సెట్) గోపయ్య సమేత తిరుపతమ్మవారు

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన ఎన్టీఆర్ జిల్లాలోని శ్రీతిరుపతమ్మ వారి ఆలయ వార్షికాదాయం రూ.10.33 కోట్లకు చేరుకుంది. 2019 తరువాత కోవిడ్ కారణంగా అమ్మవారి ఆలయ ఆదాయం గణనీయంగా తగ్గింది. కోవిడ్‌కు ముందు ఆలయ ఆదాయం రూ.8 కోట్ల నుంచి రూ.9 కోట్ల లోపు ఉండేది. కోవిడ్ సమయంలో ఆదాయం రూ.4 కోట్లకు పడిపోయింది. ఆ తర్వాత 2021-22 ఆర్థిక సంవత్సరం వార్షికాదాయం రూ.8,15,27,180 వచ్చింది. 2022-23 సంవత్సరంలో ముందెన్నడూ లేనివిధంగా రూ.10,33,56,802 ఆదాయం సమకూరింది.

అభివృద్ధితో పాటు పెరుగుతున్న ఆదాయం

శ్రీతిరుపతమ్మ వారి ఆలయం దినదినాభివృద్ధి చెందుతున్న విధంగానే ఆలయ ఆదాయం కూడా పెరుగుతోంది. ప్రస్తుతం ఆలయానికి సంబంధించి సుమారుగా రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రతి శుక్ర, ఆదివారాల్లో 20 నుంచి 40 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటుండగా, మిగిలిన రోజుల్లో 2 నుంచి 5 వేల మంది భక్తులు దర్శించుకుంటారు. ఏడాదిలో సుమారు కోటి మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ముఖ్యంగా ఈ క్షేత్రంలో సంతానం కావాల్సిన వారు అమ్మవారికి ముడుపులు కట్టటం, అన్నప్రాసన, పుట్టెంట్రుకలు, కల్యాణాలు చేసుకోవటం, కుంకుమపూజ, గోపూజతోపాటు అమ్మవారికి పాలు, పొంగళ్లతో బోనాలు చేయటం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ఆంధ్రా నుంచే కాకుండా తెలంగాణ నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వీఐపీల తాకిడి కూడా పెరుగుతోంది. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయి. దాతలు నిత్యాన్నదానం, గదుల నిర్మాణం, స్వామివారి బంగారు తలపాగా, గోవుల సంరక్షణ అంకమ్మవారి ఆలయ గోపురం వెండి తాపడం తయారీకి విరాళాలు అందజేస్తున్నారు.

ఆలయ అభివృద్ధిపై దృష్టి



అమ్మవారి ఆలయం అభివృద్ధి చెందుతోంది.నిత్యాన్నదానంలో కూడా భక్తుల సంఖ్య పెంచాం. ఆలయ అభివృద్ధికి దాతలు కూడా ముందుకు వస్తున్నారు. దాతల సాయంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రస్తుతం రూ.15 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.

– కె.రమేష్‌నాయుడు, ఆలయ ఈఓ

అమ్మవారి వార్షిక ఆదాయ వివరాలు.....

విభాగం	2021-22	2022-23	పెరిగిన ఆదాయం
హుండీలు	రూ.3,67,30,358	రూ.4,41,18,677	రూ.73,88,319
గదులు, సత్రాలు	రూ.16,41,000	రూ.26,84,000	రూ.10,43,000
ప్రసాదాలు	రూ.2,57,20,780	రూ.2,89,62,055	రూ.32,41,275
దర్శనాలు	రూ.1,70,60.755	రూ.2,70,30,464	రూ.99,69,709
సేవలు			
కానుకలు	రూ.3,74,287	రూ.5,61,606	రూ. 1,87,319
మొత్తం	రూ.8,15,27,180	రూ.10,33,56,802	రూ.2,18,29,622

బైక్ ఢీకొని ముగ్గురికి గాయాలు

కోనేరుసెంటర్: బైక్ ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎస్ఐ చాణక్య తెలిపిన వివరాల ప్రకారం... జగ్గయ్యపేటకు చెందిన గురిజేపల్లి వెంకటనారాయణ, గుడివాడకు చెందిన వానపల్లి శోభనాచలపతిరావు వియ్యంకులు. వెంకటనారాయణ కుమార్తెను శోభనా చలపతిరావు కుమారుడుకి ఇచ్చి వివాహం చేశారు. దంపతులు మచిలీపట్నంలో ఉంటున్నారు. వియ్యంకులు ఇరువురు కలిసి మచిలీపట్నం వచ్చారు. సరదా కోసం ఇరువురు కలిసి శుక్రవారం బైక్‌పై సుల్తానగరం సమీపంలోని ఫ్లై ఓవర్‌పైకి వెళ్లారు. బైక్‌ను ఓ వైపు పార్కింగ్ చేసి మరో వైపునకు నడుస్తూ రోడ్డు క్రాస్ చేస్తుండగా కాజ గ్రామానికి చెందిన యువకుడు పెదపూడి షైనీసుందర్ బైక్‌పై వేగంగా వచ్చి వీరిని ఢీ కొట్టాడు. వెంకటనారాయణ తలకు, చలపతిరావు కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన షైనీసుందర్ రోడ్డుపై పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితులను మచిలీపట్నం సర్వజన ఆస్పత్రికి తరలించారు. వెంకట నారాయణ, షైనీసుందర్‌ల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడకు తరలించారు.

శరవేగంగా డ్రెయినేజీ పూడిక తీత పనులు

కోడూరు: పంట పొలాల్లోని మురుగు బయటకు పోయేందుకు చేపట్టిన డ్రెయినేజీ పూడికతీత పనులు శరవేగంగా సాగుతున్నాయి. జయపురం నుంచి ఉల్లిపాలెం వరకు లింగన్నకోడు డ్రెయినేజీ పూడికతీత పనులను భారీ యంత్రాలతో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నరసింహపురం వద్ద డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం, తూడును తొలగిస్తున్నారు. డ్రెయినేజీ డీఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రూ.32.5 లక్షలతో సుమారు 12.5 కిలోమీటర్ల మేర పూడికతీత పనులు జరుగుతున్నాయని, పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. అవుట్‌పాల్ స్లూయిస్‌లకు కూడా అవసరమైన మరమ్మతులు చేస్తామన్నారు. పనులను జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, నాయకులు పరిశీలించారు.

ఏపీటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

చల్లపల్లి: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చల్లపల్లి మండల శాఖ నూతన అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన భోగాది వాసుదేవరావు ఎన్నికయ్యారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి. సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో నూతన పాలకవర్గ ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షుడిగా వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శిగా పాగోలు దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా యూ.కృష్ణారావు, వీఎస్ భార్గవ, కె.మాధవీలత, జిల్లా కౌన్సిలర్లుగా కొండవీటి నాగరాజు, సీహెచ్ రాధారాణి, టి.శ్రీనివాసరావు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.

గురువులు ఆదర్శంగా ఉండాలి



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న కామేశ్వరరావు

గూడూరు: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అలాంటి వృత్తిలో ఉన్న గురువులు ఆదర్శంగా ఉండాలని ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు అన్నారు. ఆకుమర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలం ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీ అయిన డి.లక్ష్మీకుమారి, బి.రమ్యశ్రీలను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు టి.దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్ఫలితాలు ఇస్తున్న అమృత్ సరోవర్ పథకం

జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్



పరిటాలలో క్వారీ దిబ్బ గురించి జేసీ, డీపీఓలకు వివరిస్తున్న సర్పంచి ఆనందజ్యోత్స్న

పరిటాల(కంచికచర్ల): ప్రకృతి అందించిన ప్రతి వర్షపు బొట్టును వడిసి పట్టుకుని చెరువులను నింపడం ద్వారా రైతాంగానికి సాగునీరు, పశువులకు తాగునీరు అందించడంలో అమృత్ సరోవర్ సత్ఫలితాలను ఇస్తుందని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్ తెలిపారు. కంచికచర్ల మండలంలోని పరిటాల క్వారీ దిబ్బను ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పనులను అధికారులతో కలసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమృత్ సరోవర్ కింద చెరువులు, క్వారీ దిబ్బలను అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సహకారంతో అమృత్ సరోవర్ పథకం ద్వారా కుంటలు, చెరువులను అభివృద్ధి చేసి నీటి నిల్వల సామర్థ్యం పెంచే చర్యలు తీసుకున్నామన్నారు. అమృత్ సరోవర్ ద్వారా సంపూర్ణంగా సాగునీరు, పశువులకు తాగునీరు అందించగలుగుతున్నామన్నారు. గ్రామీణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో దిబ్బ చుట్టూ గట్లను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, గట్లపై ఫలసాయపు మొక్కలు నాటి సిమెంటు బల్లలను ఏర్పాటు చేయటం ద్వారా పార్కులను తలపించే వాతావరణాన్ని తీసుకువస్తున్నామన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ సునీత, జిల్లా పంచాయతీ అధికారి జయచంద్ర గాంధీ, డీటీ నాగుల్‌మీరా, సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, ఎంపీటీసీ సభ్యురాలు కర్ల రాధిక, వైఎస్సార్‌సీపీ నాయకులు యద్దనపూడి విజయారావు, చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, కర్ల రామకృష్ణ, ఎంపీడీఓ కె.బాలశంకరరావు, తహసీల్దార్ శంకరబాబు, పంచాయతీ కార్యదర్శి మీర్జా వలి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అరగంటలోనే అమ్మవారి దర్శనం

అధిక శ్రావణం కావడంతో దుర్గ గుడిపై రద్దీ సాధారణం



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శుక్రవారం భక్తుల రద్దీ సాధారణంగా కనిపించింది. శుక్రవారం అయినప్పటికీ అధిక శ్రావణం కావడంతో భక్తుల రద్దీ తక్కువగా ఉండటంతో అర్ధగంటలోనే అమ్మవారి దర్శనం పూర్తవుతోంది. ఉదయం నుంచి భక్తుల రద్దీ అంతంత మాత్రంగానే ఉండగా, మధ్యాహ్నం మహా నివేదన అనంతరం కొంత కనిపించింది. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ మరో కొద్ది రోజుల్లో ప్రారంభం కానుండటంతో యువతీ, యువకులు తమకు నచ్చిన కాలేజీలో సీటు రావాలని అమ్మవారిని మొక్కుకున్నారు. మధ్యాహ్నం 12.20 గంటలకు తిరిగి దర్శనాలు ప్రారంభం కాగా 1.30 గంటల వరకు భక్తుల రద్దీ కనిపించింది. మరో వైపున వాతావరణం చల్లగా ఆహ్లాదకరంగా ఉండటంతో కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రికి విచ్చేసిన భక్తులు అమ్మవారి దర్శనం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించి ఆలయం ప్రాంగణంలోనే సేద తీరారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత క్యూలైన్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. సాయంత్రం ఆరు గంటలకు అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం కొంత రద్దీ కనిపించింది.

శరవేగంగా విజయవాడ బైపాస్ రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం

మర్లపాలెం ఫ్లై ఓవర్ నెలరోజుల్లో పూర్తికి సన్నాహాలు



మర్లపాలెం వద్ద రైల్వేట్రాక్‌పై నిర్మించిన ఫ్లై ఓవర్

గన్నవరం: భారతమాల ప్రాజెక్ట్‌లో భాగంగా మండలంలోని చిన్నఅవుటపల్లి నుంచి గొల్లపూడి వరకు చేపట్టిన జాతీయ రహదారి బైపాస్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. విజయవాడ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సుమారు రూ.1,225 కోట్లతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. ప్యాకేజీ-3లో భాగంగా బైపాస్ నిర్మాణ పనుల కాంట్రాక్ట్‌ను దక్కించుకున్న మెగా ఇంజినీరింగ్ సంస్థ ఇప్పటికే 80 శాతం పనులను పూర్తిచేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలకమైన గొల్లపూడి, గన్నవరం శివారు మర్లపాలెం వద్ద రెండు రైల్వే ఫ్లై ఓవర్‌ల నిర్మాణ పనులను కూడా మెగా సంస్థ ప్రారంభించింది. ఇందుకు అవసరమైన అనుమతులు రైల్వే శాఖ నుంచి రావడంతో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేశారు. మర్లపాలెం రైల్వే ట్రాక్ వద్ద ఇరువైపులా నిర్మించిన పిల్లర్లపై ఐరన్ గడ్డర్ల అమరిక పనులను పూర్తిచేశారు. ఐరన్ గడ్డర్లపై ఆరు లైన్ల రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఫ్లై ఓవర్‌ను బీబీ గూడెం, చిన్నఅవుటపల్లి వైపు అనుసంధాన పనులను చేస్తున్నారు. మరో నెల రోజుల్లో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పూర్తిచేసి వాహనాల రాకపోకలకు సిద్ధం చేసేందుకు కాంట్రాక్ట్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్తున్నారు. గొల్లపూడి రైల్వే ఫ్లై ఓవర్ కూడా పూర్తయితే బైపాస్ నిర్మాణ పనులు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అధికారులు పేర్కొంటున్నారు.

దివ్యాంగ విద్యార్థుల గుర్తింపునకు ఇంటింటి సర్వే



దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు సర్వేను పరిశీలిస్తున్న ఏడుకొండలు

పెడన: దివ్యాంగ విద్యార్థులను గుర్తించేందుకు శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వే ప్రక్రియను సమగ్ర శిక్షా సహిత విద్యా సమన్వయకర్త కె.ఏడుకొండలు పరిశీలించి మాట్లాడారు. సర్వే ఈనెల 28వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి ప్రశస్త యాప్‌లో వివరాలు నమోదు చేసి అప్‌లోడ్ చేస్తారని చెప్పారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సదరు విద్యార్థుల తల్లిదండ్రులకు సర్వే సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. సీఆర్పీలు పాల్గొన్నారు.



ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

కృత్తివెన్ను: ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తోందని ఉద్యానవన అధికారి మానస అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చినగొల్లపాలెం సచివాలయం వద్ద ఉద్యాన, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో రైతులకు సాగు, సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మానస మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ శాఖాధికారి జెస్సీ, సర్పంచ్ సునీల్, ఎంపీటీసీ మహాలక్ష్మిణుడు, రైతులు పాల్గొన్నారు.



రాయితీలను వినియోగించుకోవాలి

ఉద్యానవన శాఖాధికారి రమేష్

పులిగడ్డ(అవనిగడ్డ): ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖాధికారి ఎన్. రమేష్ అన్నారు. మండల పరిధి పులిగడ్డలో శుక్రవారం రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యాన వన శాఖ ద్వారా అందిస్తున్న రాయితీ పథకాలను వివరించారు. బిందు, తుంపర్ల సేద్యానికి 50 నుంచి 100 శాతం సబ్సిడీ ఇస్తారని చెప్పారు. కూరగాయల సాగుకు శాశ్వత పందిళ్లకు ఎకరాకు లక్ష రూపాయలు సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచించారు. సర్పంచ్ దాసరి విజయ్‌కుమార్, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

కేడీసీసీబీ ఛైర్‌పర్సన్ పద్మావతికి ఘన సన్మానం



గూడూరు: కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్‌పర్సన్‌గా నియమితులైన తాతినేని పద్మావతిని మంత్రి జోగి రమేష్ ఘనంగా సత్కరించారు. గూడూరు సమీపంలోని సుమ కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తాతినేని పద్మావతి మంత్రి జోగి రమేష్‌ను కలిశారు. పద్మావతితో పాటు డైరెక్టర్‌గా నియమితులైన తలుపుల వెంకట కృష్ణారావును మంత్రి జోగి రమేష్ అభినందించారు. పెడన మున్సిపల్ ఛైర్మన్ కటకం నాగకుమారి, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, ఆర్బీకే ఛైర్మన్ పర్ణం పెదబాబు, ఏపీ ఎస్ఎఫ్‌సీ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, రాయవరం పీఏసీఎస్ ఛైర్మన్ కోళ్ల బాలకృష్ణ, సర్పంచి లింగం సులోచనారాణి, సీహెచ్‌సీ డైరెక్టర్ బత్తిన త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

మోపిదేవి: మొక్కలు పెంచే నర్సరీ యాజమాన్యాలు తప్పని సరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఉద్యాన వన శాఖా ధికారి ఎన్. రమేష్ అన్నారు. మోపిదేవిలోని కూరగాయల నర్సరీ కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులకు చీడ పీడలు లేని నారు అందించాలని సూచించారు.































లేగ దూడలపై శ్రద్ధ అవసరం

బంటుమిల్లి: పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే పశు పోషకులు లేగ దూడల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని గన్నవరం పశుగణాభివృద్ధి సంస్థ సీఈఓ డాక్టర్ కె. శ్రీనివాసులు అన్నారు. ముంజులూరు పాల కేంద్రం వద్ద లేగ దూడల అందాల పోటీలను శుక్రవారం నిర్వహించారు. 47 మంది రైతులకు చెందిన దూడలు పాల్గొన్నాయి. విజేతలైన లేగదూడల యజమానులకు ఎంపీటీసీ కె. విజయలక్ష్మితో కలిసి సీఈఓ బహుమతులు అందజేశారు.

ఇత్తడి రుద్రాక్ష మండపం సమర్పణ

భావదేవరపల్లి(నాగాయలంక): స్థానిక కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయానికి గర్భగుడిలో శివలింగంపై నిర్మించే ఇత్తడి రుద్రాక్ష మండపాన్ని శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన దాత అందజేశారు. హైదరాబాద్‌లో స్థిరపడిన బాపట్ల జిల్లా అలపర్రు గ్రామస్తుడు బీసాబత్తిన రమణారావు, కల్యాణి దంపతులు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పూషడపు నిరంజన రావు, శివ సత్యవతి దంపతులకు రూ. 1.2 లక్షలు విలువ చేసే ఇత్తడి రుద్రాక్ష మండపాన్ని అందజేశారు.

సురక్షతో లబ్ధిదారుల ముంగిటకే ఉచిత సేవలు

గూడూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు 11 రకాల సేవలు ప్రజల ముంగిటకే ఉచితంగా అందిస్తున్నారని గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు అన్నారు. రామరాజుపాలెంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రామరాజుపాలెం, చిట్టిగూడూరు గ్రామాలకు చెందిన 725 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, కేడీసీసీబీ డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణారావు, ఆర్బీకే చైర్మన్ పర్ణం మహాలక్ష్మయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెడన: మండలంలోని నందమూరు సచివాలయం వద్ద జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఎంపీపీ రాజులపాటి వాణి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. సర్పంచ్ పి. నరసింహారావు, ఎంపీటీసీ బి. ఉదయకుమార్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు డి. భైరవలింగం, ఎంపీడీఓ రెడ్డయ్య, ఈఓపీఆర్డీ జయరాముడు పాల్గొన్నారు.

దక్షిణ చిరువోలులంక(అవనిగడ్డ): మండల పరిధిలోని దక్షిణ చిరువోలులంకలో శుక్రవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి సర్పంచ్ సనకా సుబ్రహ్మణ్యం, మండల కో–ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా, తహసీల్దార్ రామకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీఓ శైలజ సర్టిఫికెట్లను అందించారు. సచివాలయ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.



రామరాజుపాలెంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న నాయకులు

ఆముదార్లంక(చల్లపల్లి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు ప్రయోజనకరమని ఎంపీడీఓ సీహెచ్ చిన రాట్నాలు అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ నడకుదుటి ఆదిలక్ష్మి అధ్యక్షతన జగనన్న సురక్ష శిబిరం జరిగింది. లబ్ధిదారులకు 613 సర్టిఫికెట్లను ఉచితంగా అందజేశారు. డీటీ కుమార్, ఈఓఆర్డీ బూరేపల్లి అశోక్, సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణ మోహన్, పంచాయతీ ఈఓ ఆకుల సాంబశివరావు, వీఆర్వో అవనిగడ్డ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

కృత్తివెన్ను: గరిశపూడిలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ ప్రారంభిస్తారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెంకట్రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ భవనాన్ని రూ. 40 లక్షలతో నిర్మించారు.

ఓటర్ల సర్వే సక్రమంగా నిర్వహించాలి

పెడన: సమగ్ర ఓటరు సర్వేను బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ) సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ పి. మధుసూదనరావు అన్నారు. సమగ్ర ఓటరు సర్వే ప్రక్రియను పట్టణంలో శుక్రవారం ఉదయం పరిశీలించి మాట్లాడారు. ఓటరు సర్వేను బీఎల్ఓలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకుల సహకారం తీసుకుని వారు చెప్పిన వివరాలను ఖచ్చితంగా ఉన్నదీ లేనిది పరిశీలించుకోవాలన్నారు. డబుల్ ఎంట్రీలు, చనిపోయిన వారి వివరాలు, స్థానికంగా లేని వారి పేర్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పొరపాట్లకు తావులేకుండా ఓటర్ల జాబితాలు ఉండాలని స్పష్టం చేశారు. ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం వెంటనే చేయాలన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం సీనియర్ అసిస్టెంట్ సుందరం, వెంకట్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలి

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి. కామరాజు శుక్రవారం తెలిపారు. వృద్ధాశ్రమాలు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్ట్, కంపెనీస్ యాక్ట్, ఇండియన్ ట్రస్ట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రార్ ఆఫీస్‌లో కూడా నమోదు చేసుకుని ఉండాలన్నారు. అనుమతులు లేకుండా వృద్ధాశ్రమాలు నడిపితే రూ. 25 వేల వరకు జరిమానా విధిస్తారని చెప్పారు. మరిన్ని వివరాలకు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పులిగడ్డలో ఇల్లు దగ్ధం

పులిగడ్డ(అవనిగడ్డ): పులిగడ్డలో గ్రామంలోని చెన్ను నరేంద్రకు చెందిన ఇల్లు శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. అగ్నిమాపక అధికారి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నరేంద్రకు చెందిన గృహంలో శుక్రవారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లోని విలువైన వస్తువులు, సామగ్రి కాలిపోయాయి. రూ.లక్ష వరకు ఆస్తినష్టం జరిగింది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మచిలీపట్నంటౌన్: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఈఈ ఎం. భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈడేపల్లి, రుస్తుంబాద, రాజాగారి సెంటర్, చెమ్మనగిరి పేట, గొడుగుపేట, విజయవాడ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని చెప్పారు.

క్లుప్తంగా

ధ్రువీకరణ పత్రాలు, బంగారు ఆభరణాలు ఇవ్వండి

ఇండియన్ బ్యాంక్ అధికారులను ఆదేశించిన వినియోగదారుల కమిషన్

చిలకలపూడి(మచిలీపట్నం): ఖాతాదారులకు ఆస్తి ధ్రువీకరణ పత్రాలు, బంగారు ఆభరణాలు అందజేయాలని వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు చింతలపూడి కిషోర్‌కుమార్, సభ్యులు నందిపాటి పద్మారెడ్డి, శ్రీలక్ష్మీ రాయల శుక్రవారం తీర్పు చెప్పారు. కృత్తివెన్నులోని ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్‌లో శ్రీనివాస మహంకాళ రావు అనే వ్యక్తి వ్యవసాయ పంట రుణం, గోల్డ్ లోన్ తీసుకున్నారు. అనంతరం ఆయన మృతి చెందారు. లీగల్ హెయిర్ అయిన అతని భార్య పి.సీత పంట రుణం, గోల్డ్‌లోన్ చెల్లించినప్పటికీ బ్యాంకు అధికారులు హామీ పెట్టిన పత్రాలు, బంగారు ఆభరణాలు తిరిగి ఇవ్వకపోవడంతో వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. విచారణ చేసిన అనంతరం కమిషన్ ధ్రువీకరణ పత్రాలు, బంగారంతో పాటు మానసిక వేదన కలిగించినందుకు రూ. 25 వేలు, వ్యాజ్యం ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు తీర్పు చెప్పిన 30 రోజుల్లోగా సీతకు చెల్లించాలని ఆదేశించారు.

మునేరుకు భారీగా వరద నీరు

పెనుగంచిప్రోలు: మునేరుకు ఎగువన ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గురువారం అర్ధరాత్రి నుంచి మునేరుకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. శ్రీతిరుపతమ్మ వారి ఆలయం వద్ద మునేరులోకి ఎవరూ వెళ్లకుండా గేటు వేయించి హోం గార్డులను రక్షణగా ఏర్పాటు చేశారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక స్పందన

కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శివనారాయణరెడ్డి



ఉద్యోగుల సమస్యలు వింటున్న కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శివనారాయణరెడ్డి

చిలకలపూడి(మచిలీపట్నం): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ డి.శివనారాయణరెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో శుక్రవారం వివిధ శాఖల ఉద్యోగుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. శివనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి నెల మూడో శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం ద్వారా ఉద్యోగుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వాటిని జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకుని వాటిని పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను నమోదు చేసి కలెక్టర్ రాజాబాబు దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులతో తగిన చర్యలు చేపట్టేందుకు పంపుతామన్నారు. ప్రత్యేక స్పందన కార్యక్రమంలో 12 వినతిపత్రాలను స్వీకరించామని తెలిపారు. ఏపీ రివైజ్డ్ నేషనల్ టీబీ కంట్రోల్ ప్రోగ్రాం కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం వారు 2014 జూన్ 2వ తేదీ నాటికి 5 సంవత్సరాల సర్వీసును పూర్తి చేశామని, తమ సర్వీసులను కూడా క్రమబద్ధీకరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ సీపీఎస్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ జీవీ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ టీవీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర దిన వేడుకలకు ముందస్తు ఏర్పాట్లు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): 77వ భారత స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డికి వివరించారు. స్వాతంత్య్ర దిన వేడుకల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి శుక్రవారం తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం నుంచి కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఆగస్టు 15 వ తేదీన నిర్వహించే 77వ స్వాతంత్య్ర దిన వేడుకలకు నగరపాలక సంస్థ, సాధారణ పరిపాలన శాఖ, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, ఫైర్ శాఖలతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి స్వాతంత్య్ర దిన వేడుకలకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులకు విధులను కేటాయిస్తామన్నారు. స్టేడియంతో పాటు పరిసరాలు, ప్రాంగణాన్ని వేడుకలకు అనుగుణంగా సిద్ధం చేస్తున్నామన్నారు. సామాన్య ప్రజలకు వీఐపీలు, వీవీఐపీలకు సౌకర్యాలు, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేడుకలకు ప్రతి రోజు నిర్వహించే రిహార్సల్స్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ ఢిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి వివరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మోపిదేవి: దేవదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంపుదల చేయడంపై దేవదాయ శాఖ సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు. దేవదాయ, ధర్మాదాయ శాఖ పరిపాలన, ధార్మిక సిబ్బంది సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిబాబు అధ్యక్షతన జిల్లా స్థాయి అర్చక స్వాములు, ఎన్ఎంఆర్‌ల సమావేశం మోపిదేవి టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. సాయిబాబు మాట్లాడుతూ సిబ్బంది మిగిలిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. నాయకులు తిమ్మన రామకృష్ణ, చంద్రశేఖర్ శర్మ, సత్యశ్రీ, నరేంద్రశర్మ, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

సందర్శకులు కోటి..ఆదాయం రూ.10 కోట్లు

- గణనీయంగా పెరిగిన తిరుపతమ్మ ఆలయ ఆదాయం
- 2022-23లో రూ.10.33 కోట్లకు పైగా వార్షిక రాబడి
- 2021-22 కంటే రూ.2.18 కోట్లకు పైగా అదనం
- రూ.15 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు



పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మవారి ఆలయం (ఇన్‌సెట్) గోపయ్య సమేత తిరుపతమ్మవారు

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన ఎన్టీఆర్ జిల్లాలోని శ్రీతిరుపతమ్మ వారి ఆలయ వార్షికాదాయం రూ.10.33 కోట్లకు చేరుకుంది. 2019 తరువాత కోవిడ్ కారణంగా అమ్మవారి ఆలయ ఆదాయం గణనీయంగా తగ్గింది. కోవిడ్‌కు ముందు ఆలయ ఆదాయం రూ.8 కోట్ల నుంచి రూ.9 కోట్ల లోపు ఉండేది. కోవిడ్ సమయంలో ఆదాయం రూ.4 కోట్లకు పడిపోయింది. ఆ తర్వాత 2021-22 ఆర్థిక సంవత్సరం వార్షికాదాయం రూ.8,15,27,180 వచ్చింది. 2022-23 సంవత్సరంలో ముందెన్నడూ లేనివిధంగా రూ.10,33,56,802 ఆదాయం సమకూరింది.

అభివృద్ధితో పాటు పెరుగుతున్న ఆదాయం

శ్రీతిరుపతమ్మ వారి ఆలయం దినదినాభివృద్ధి చెందుతున్న విధంగానే ఆలయ ఆదాయం కూడా పెరుగుతోంది. ప్రస్తుతం ఆలయానికి సంబంధించి సుమారుగా రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రతి శుక్ర, ఆదివారాల్లో 20 నుంచి 40 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటుండగా, మిగిలిన రోజుల్లో 2 నుంచి 5 వేల మంది భక్తులు దర్శించుకుంటారు. ఏడాదిలో సుమారు కోటి మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ముఖ్యంగా ఈ క్షేత్రంలో సంతానం కావాల్సిన వారు అమ్మవారికి ముడుపులు కట్టటం, అన్నప్రాసన, పుట్టెంట్రుకలు, కల్యాణాలు చేసుకోవటం, కుంకుమపూజ, గోపూజతోపాటు అమ్మవారికి పాలు, పొంగళ్లతో బోనాలు చేయటం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ఆంధ్రా నుంచే కాకుండా తెలంగాణ నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. వీఐపీల తాకిడి కూడా పెరుగుతోంది. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయి. దాతలు నిత్యాన్నదానం, గదుల నిర్మాణం, స్వామివారి బంగారు తలపాగా, గోవుల సంరక్షణ అంకమ్మవారి ఆలయ గోపురం వెండి తాపడం తయారీకి విరాళాలు అందజేస్తున్నారు.

ఆలయ అభివృద్ధిపై దృష్టి



అమ్మవారి ఆలయం అభివృద్ధి చెందుతోంది. నిత్యాన్నదానంలో కూడా భక్తుల సంఖ్య పెంచాం. ఆలయ అభివృద్ధికి దాతలు కూడా ముందుకు వస్తున్నారు. దాతల సాయంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రస్తుతం రూ.15 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.

– కె.రమేష్‌నాయుడు, ఆలయ ఈఓ

అమ్మవారి వార్షిక ఆదాయ వివరాలు.....

విభాగం	2021-22	2022-23	పెరిగిన ఆదాయం
హుండీలు	రూ.3,67,30,358	రూ.4,41,18,677	రూ.73,88,319
గదులు, సత్రాలు	రూ.16,41,000	రూ.26,84,000	రూ.10,43,000
ప్రసాదాలు	రూ.2,57,20,780	రూ.2,89,62,055	రూ.32,41,275
దర్శనాలు	రూ.1,70,60.755	రూ.2,70,30,464	రూ.99,69,709
సేవలు			
కానుకలు	రూ.3,74,287	రూ.5,61,606	రూ. 1,87,319
మొత్తం	రూ.8,15,27,180	రూ.10,33,56,802	రూ.2,18,29,622

బైక్ ఢీకొని ముగ్గురికి గాయాలు

కోనేరుసెంటర్: బైక్ ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎస్ఐ చాణక్య తెలిపిన వివరాల ప్రకారం... జగ్గయ్యపేటకు చెందిన గురిజేపల్లి వెంకటనారాయణ, గుడివాడకు చెందిన వానపల్లి శోభనా చలపతిరావు వియ్యంకులు. వెంకటనారాయణ కుమార్తెను శోభనా చలపతిరావు కుమారుడుకి ఇచ్చి వివాహం చేశారు. దంపతులు మచిలీపట్నంలో ఉంటున్నారు. వియ్యంకులు ఇరువురు కలిసి మచిలీపట్నం వచ్చారు. సరదా కోసం ఇరువురు కలిసి శుక్రవారం బైక్‌పై సుల్తానగరం సమీపంలోని ఫ్లై ఓవర్‌పైకి వెళ్లారు. బైక్‌ను ఓ వైపు పార్కింగ్ చేసి మరో వైపునకు నడుస్తూ రోడ్డు క్రాస్ చేస్తుండగా కాజ గ్రామానికి చెందిన యువకుడు పెదపూడి షైనీసుందర్ బైక్‌పై వేగంగా వచ్చి వీరిని ఢీ కొట్టాడు. వెంకటనారాయణ తలకు, చలపతిరావు కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన షైనీ సుందర్ రోడ్డుపై పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితులను మచిలీపట్నం సర్వజన ఆస్పత్రికి తరలించారు. వెంకట నారాయణ, షైనీసుందర్‌ల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడకు తరలించారు.

శరవేగంగా డ్రెయినేజీ పూడిక తీత పనులు

కోడూరు: పంట పొలాల్లోని మురుగు బయటకు పోయేందుకు చేపట్టిన డ్రెయినేజీ పూడికతీత పనులు శరవేగంగా సాగుతున్నాయి. జయపురం నుంచి ఉల్లిపాలెం వరకు లింగన్నకోడు డ్రెయినేజీ పూడికతీత పనులను భారీ యంత్రాలతో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నరసింహపురం వద్ద డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తా చెదారం, తూడును తొలగిస్తున్నారు. డ్రెయినేజీ డీఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రూ.32.5 లక్షలతో సుమారు 12.5 కిలోమీటర్ల మేర పూడికతీత పనులు జరుగుతున్నాయని, పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. అవుట్‌ఫాల్ స్లూయిస్‌లకు కూడా అవసరమైన మరమ్మతులు చేస్తామన్నారు. పనులను జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, నాయకులు పరిశీలించారు.

ఏపీటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

చల్లపల్లి: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చల్లపల్లి మండల శాఖ నూతన అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన భోగాది వాసుదేవరావు ఎన్నికయ్యారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వి. సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిలర్ జి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో నూతన పాలకవర్గ ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షుడిగా వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శిగా పాగోలు దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా యూ.కృష్ణారావు, వీఎస్ భార్గవ, కె.మాధవీలత, జిల్లా కౌన్సిలర్లుగా కొండవీటి నాగరాజు, సీహెచ్ రాధారాణి, టి.శ్రీనివాసరావు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.

గురువులు ఆదర్శంగా ఉండాలి



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న కామేశ్వరరావు

గూడూరు: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అలాంటి వృత్తిలో ఉన్న గురువులు ఆదర్శంగా ఉండాలని ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు అన్నారు. ఆకుమర్రు ప్రాథమికోన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలం ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీ అయిన డి.లక్ష్మీకుమారి, బి.రమ్యశ్రీలను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు టి.దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్ఫలితాలు ఇస్తున్న అమృత్ సరోవర్ పథకం

జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్



పరిటాలలో క్వారీ దిబ్బ గురించి జేసీ, డీపీఓలకు వివరిస్తున్న సర్పంచి ఆనందజ్యోత్స్న

పరిటాల(కంచికచర్ల): ప్రకృతి అందించిన ప్రతి వర్షపు బొట్టును వడిసి పట్టుకుని చెరువులను నింపడం ద్వారా రైతాంగానికి సాగునీరు, పశువులకు తాగునీరు అందించడంలో అమృత్ సరోవర్ సత్ఫలితాలను ఇస్తుందని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.సంపత్‌కుమార్ తెలిపారు. కంచికచర్ల మండలంలోని పరిటాల క్వారీ దిబ్బను ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పనులను అధికారులతో కలసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమృత్ సరోవర్ కింద చెరువులు, క్వారీ దిబ్బలను అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సహకారంతో అమృత్ సరోవర్ పథకం ద్వారా కుంటలు, చెరువులను అభివృద్ధి చేసి నీటి నిల్వల సామర్థ్యం పెంచే చర్యలు తీసుకున్నామన్నారు. అమృత్ సరోవర్ ద్వారా సంపూర్ణంగా సాగునీరు, పశువులకు తాగునీరు అందించగలుగుతున్నామన్నారు. గ్రామీణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో దిబ్బ చుట్టూ గట్లను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, గట్లపై ఫలసాయపు మొక్కలు నాటి సిమెంటు బల్లలను ఏర్పాటు చేయటం ద్వారా పార్కులను తలపించే వాతావరణాన్ని తీసుకువస్తున్నామన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ సునీత, జిల్లా పంచాయతీ అధికారి జయచంద్ర గాంధీ, డీటీ నాగుల్‌మీరా, సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్న, ఎంపీటీసీ సభ్యురాలు కర్ల రాధిక, వైఎస్సార్‌సీపీ నాయకులు యద్దనపూడి విజయారావు, చింతా రవీంద్రనాథ్, మార్త శ్రీనివాసరావు, కర్ల రామకృష్ణ, ఎంపీడీఓ కె.బాలశంకరరావు, తహసీల్దార్ శంకరబాబు, పంచాయతీ కార్యదర్శి మీర్జా వలి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అరగంటలోనే అమ్మవారి దర్శనం

అధిక శ్రావణం కావడంతో దుర్గ గుడిపై రద్దీ సాధారణం



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శుక్రవారం భక్తుల రద్దీ సాధారణంగా కనిపించింది. శుక్రవారం అయినప్పటికీ అధిక శ్రావణం కావడంతో భక్తుల రద్దీ తక్కువగా ఉండటంతో అర్ధగంటలోనే అమ్మవారి దర్శనం పూర్తవుతోంది. ఉదయం నుంచి భక్తుల రద్దీ అంతంత మాత్రంగానే ఉండగా, మధ్యాహ్నం మహా నివేదన అనంతరం కొంత కనిపించింది. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ మరో కొద్ది రోజుల్లో ప్రారంభం కానుండటంతో యువతీ, యువకులు తమకు నచ్చిన కాలేజీలో సీటు రావాలని అమ్మవారిని మొక్కుకున్నారు. మధ్యాహ్నం 12.20 గంటలకు తిరిగి దర్శనాలు ప్రారంభం కాగా 1.30 గంటల వరకు భక్తుల రద్దీ కనిపించింది. మరో వైపున వాతావరణం చల్లగా ఆహ్లాదకరంగా ఉండటంతో కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రికి విచ్చేసిన భక్తులు అమ్మవారి దర్శనం అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించి ఆలయం ప్రాంగణంలోనే సేద తీరారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత క్యూలైన్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. సాయంత్రం ఆరు గంటలకు అమ్మవారి పంచహారతుల సేవ అనంతరం కొంత రద్దీ కనిపించింది.

శరవేగంగా విజయవాడ బైపాస్ రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం

మర్లపాలెం ఫ్లై ఓవర్ నెలరోజుల్లో పూర్తికి సన్నాహాలు



మర్లపాలెం వద్ద రైల్వేట్రాక్‌పై నిర్మించిన ఫ్లై ఓవర్

గన్నవరం: భారతమాల ప్రాజెక్ట్‌లో భాగంగా మండలంలోని చిన్నఅవుటపల్లి నుంచి గొల్లపూడి వరకు చేపట్టిన జాతీయ రహదారి బైపాస్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. విజయవాడ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సుమారు రూ.1,225 కోట్లతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. ప్యాకేజీ-3లో భాగంగా బైపాస్ నిర్మాణ పనుల కాంట్రాక్ట్‌ను దక్కించుకున్న మెగా ఇంజినీరింగ్ సంస్థ ఇప్పటికే 80 శాతం పనులను పూర్తిచేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలకమైన గొల్లపూడి, గన్నవరం శివారు మర్లపాలెం వద్ద రెండు రైల్వే ఫ్లై ఓవర్‌ల నిర్మాణ పనులను కూడా మెగా సంస్థ ప్రారంభించింది. ఇందుకు అవసరమైన అనుమతులు రైల్వే శాఖ నుంచి రావడంతో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేశారు. మర్లపాలెం రైల్వే ట్రాక్ వద్ద ఇరువైపులా నిర్మించిన పిల్లర్లపై ఐరన్ గడ్డర్ల అమరిక పనులను పూర్తిచేశారు. ఐరన్ గడ్డర్లపై ఆరు లైన్ల రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఫ్లై ఓవర్‌ను బీబీ గూడెం, చిన్నఅవుటపల్లి వైపు అనుసంధాన పనులను చేస్తున్నారు. మరో నెల రోజుల్లో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పూర్తిచేసి వాహనాల రాకపోకలకు సిద్ధం చేసేందుకు కాంట్రాక్ట్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్తున్నారు. గొల్లపూడి రైల్వే ఫ్లై ఓవర్ కూడా పూర్తయితే బైపాస్ నిర్మాణ పనులు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అధికారులు పేర్కొంటున్నారు.

దివ్యాంగ విద్యార్థుల గుర్తింపునకు ఇంటింటి సర్వే



దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు సర్వేను పరిశీలిస్తున్న ఏడుకొండలు

పెడన: దివ్యాంగ విద్యార్థులను గుర్తించేందుకు శుక్రవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వే ప్రక్రియను సమగ్ర శిక్షా సహిత విద్యా సమన్వయకర్త కె.ఏడుకొండలు పరిశీలించి మాట్లాడారు. సర్వే ఈనెల 28వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి ప్రశస్త యాప్‌లో వివరాలు నమోదు చేసి అప్‌లోడ్ చేస్తారని చెప్పారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సదరు విద్యార్థుల తల్లిదండ్రులకు సర్వే సిబ్బంది అవగాహన కలిగించాలన్నారు. సీఆర్పీలు పాల్గొన్నారు.